APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక


neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 02-04-2025 | సంపుటి : 15 | సంచిక : 246 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



ప్రజలే ముందు తరవాతే మిగతా పనులు

2లో



ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

2లో

# హెచ్‌సీయూ భూవివాదం

- కొనసాగిన బీజేపీ నాయకుల నిర్బంధాలు
- పార్లమెంట్ సాక్షిగా భూముల వేలం ఆపాలని చర్చ
- భూముల సందర్శనకు వెళుతున్న బీజేపీ నాయకుల నిర్బంధం
- రాష్ట్ర వ్యాప్తంగా పలువురు నాయకుల గృహ నిర్బంధం
- అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య కొనసాగుతున్న సమరం







**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూ వివాదం రాష్ట్రంలో హాట్ టాపిక్ గా మారింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించే ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసిన విషయం తెలిసిందే! ఆదివారం ఉగాది పండుగ రోజున వందల సంఖ్యలో పోలీసులు క్యాంపస్ లోకి ప్రవేశించి జెసిబిలతో భూములను చదును చేయడంతో రగడ మొదలైంది. పార్లమెంట్ సాక్షిగా భూముల వేలం ఆపాలని చర్చ ఆ భూముల వేలం ఆపాలని ఆయన కోరారు. అరుదైన పక్షులు, వృక్ష జాతులు ఉన్నాయని వాటిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఉగాది పండుగ నాడు అర్ధరాత్రి హెచ్ సీయూ భూముల్లో బుల్డోజర్ లునడిచాయని పేర్కొన్నారు. భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు యుద్ధం ప్రకటించారని అన్నారు. తెలంగాణా రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం కొనసాగటం లేదని, రాహుల్, రేవంత్ రాజ్యాంగం కొనసాగుతుందని అన్నారు. ఉచిత పథకాల అమలు కోసం భూములను అమ్మొద్దని సూచించారు.

**బీజేపీ నాయకుల నిర్బంధం**

ఇదిలా ఉంటే ప్రభుత్వ తీరుకు నిరసనగా నేడు రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములను సందర్శించేందుకు సిద్ధం అయిన బీజేపీ నాయకులను పోలీసులు నిర్బంధించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం సమీపంలోని ఈ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టే ఉద్దేశ్యంతో ప్రభుత్వాధికారులు చదును చేసే పనులను చేపట్టారు. భూవివాదం నేపథ్యంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించేందుకు

మిగతా 2వ పేజీలో...

## హస్తినకు చేరిన హెచ్‌సీయు భూముల పంచాయితీ

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌కు బీజేపీ ఎంపీలు ఫిర్యాదు
- గచ్చిబౌలి భూములను రక్షించాలని వినతి
- హెచ్‌సీయు భూములపై జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి
- ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని వివరణ

**బ్యూరో ఛీఫ్ – నీలగిరివార్త :**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల పంచాయితీ తాజాగా డిల్లీకి చేరింది. నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచె గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ బీజేపీ ఎంపీలు కలిశారు. కంచె గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. పర్యావరణ, హెరిటేజ్ భూములను

మిగతా 2వ పేజీలో...



# పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

- మళ్లీ హెచ్‌సీయూ భూముల స్వాధీనానికి..
- రేవంత్‌ది బుల్డోజర్ల పాలన అనటానికి ఇదే నిదర్శనం
- ఎందుకు కాంగ్రెస్‌కు పాలన అప్పగించామని అన్నివర్గాల మనోవేదన
- కాంగ్రెస్ పాలన తీరుపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
అప్పుడు మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చిన రేవంత్, ఇప్పుడు హెచ్‌సీయూ భూములపై పడ్డాడని ఆయన పాలనలో కేవలం బుల్డోజర్లు తప్ప ఏమి కనిపించడం లేదని మాజీమంత్రి కేటీఆర్ ధ్వజ మెత్తారు. రాష్ట్ర పరిస్థితి చూస్తుంటే అసలు కాంగ్రెస్‌కు ఎందుకు పాలన అప్పగించా మంటూ అన్నివర్గాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని విమర్శించారు. తొలుత పర్యావరణ పరిరక్షణ పేరుతో చాలా మంది పేదల ఇండ్లను కూల్చివేశారని మండిపడ్డారు. ఆ తర్వాత అభివృద్ధి పేరుతో గిరిజన గ్రామాలను వెంబడించారని.. బంజరు భూములు, బల్లులు కూడా గుడ్లు పెట్టవు అన్నారని.. ఇప్పుడు మీరు జంతువుల గూళ్ళను వెంటాడి సామూ హిక హత్యలు చేస్తారంటూ మండిపడ్డారు. విధ్వంసం మీ ఏకైక నినాదం! మీ ఖజానాను దాఖలు చేయడమే ఏకైక నినాదం.. నేను మిమ్మల్ని అడుగుతున్నాను రేవంత్ రెడ్డి.. మీ బుల్డోజర్లు వారాంతంలో, రాత్రిపూట ఎందుకు నిరంతరాయంగా పనిచేశాయి.. మీరు కోర్టుకు ఎందుకు భయపడుతున్నారు? మీరు ఏమి దాచారు? అంటూ తీవ్రస్థాయిలో స్పందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు

మిగతా 2వ పేజీలో...



## నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్
- బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎంపిలకు ఎన్‌డిఎ ఆదేశం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఏకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుం దని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుం డగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసు కొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమ గ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేం ద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదిం చిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింప జేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్

మిగతా 2వ పేజీలో...



## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

- నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక
- హోంమంత్రి అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో

మిగతా 2వ పేజీలో...



# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

- ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు
- రజతోత్సవ సభపై వరంగల్ నేతలతో కేసీఆర్ చర్చ

**గజ్వేల్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలే దని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శిం చారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్‌ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్రా స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు– చేయాలని పార్టీ శ్రేణులకు

మిగతా 2వ పేజీలో...

# సీఎం రేవంత్ రెడ్డి నిజంగా తప్పు చేస్తున్నాడా?

- రాజకీయ వ్యూహాల ఫలితమనే ప్రశ్నలు ఉత్పన్నం
- గచ్చిబౌలి భూవివాదం రాష్ట్రవ్యాప్తంగా దుమారం
- రేవంత్ పాలనకు ప్రతికూలంగా మారే అవకాశం
- న్యూట్రల్‌గా ఉన్నవారు కూడా ప్రభుత్వ చర్యలపై విమర్శలు
- కీలక నిర్ణయాల్లో ప్రజాభిప్రాయ సేకరణ అవసరమంటున్న నిపుణులు







**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తీసుకుంటున్న కొన్ని నిర్ణయాలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాష్ట్రవ్యాప్తంగా దుమారం రేపుతోంది. ప్రభుత్వ భూమిగా గుర్తించిన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా, ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల్లో చెట్లు, పక్షులు, నీటి వనరులు ఉన్న దృశ్యాలు ప్రజలను కదిలించాయి. దీంతో న్యూట్రల్‌గా ఉన్నవారు కూడా ప్రభుత్వ చర్యలపై విమర్శలు చేయడం ప్రారంభించారు. ఇలాంటి పరిణామాలు చూసిన రాజకీయ విశ్లేషకులు, రేవంత్ రెడ్డి వైఖరిని వైఎస్ జగన్ మూడు రాజధానుల ప్రణాళికతో పోల్చుతూ జగన్ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా మార్చాలని నిర్ణయించుకున్నప్పుడు కూడా ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. ముఖ్యంగా రుషికొండ ప్రాంతంలో నిర్మించిన పాలెస్‌లు ఎన్నికల్లో వైసీపీకి ఎదురుదెబ్బగా మారాయి. ఇప్పుడు తెలంగాణలో రేవంత్ రెడ్డి కూడా అభివృద్ధి పేరిట ప్రకృతి నాశనం చేస్తున్నారనే విమర్శలు ఎదుర్కొం టున్నారు. భూమి ప్రభుత్వందే కావచ్చు, కానీ దాన్ని అభివృద్ధి చేయడం కంటే ప్రకృతిని కాపాడటం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇది నిజంగా రేవంత్ రెడ్డి చేసిన తప్పేనా? లేక రాజకీయ వ్యూహాల ఫలితమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రేవంత్ రెడ్డి తెలంగాణలో

మిగతా 2వ పేజీలో...

## హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్న భూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది.

2లో

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

- ఆ భూములపై సుప్రీంకోర్టులో కేసులు
- చదును పేరుతో కోర్టు ధిక్కరణ
- భూముల వేలం కాంగ్రెస్ అరాచకానికి పరాకాష్ట
- కేంద్రమంత్రి బండిసంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వం చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోందని కేంద్ర మంత్రి బండిసంజయ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిదని, అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీం కోర్టుతీర్పులున్నాయని ఆయన అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోందని, వట ఫౌండేషన్ అనే ఎన్‌జీవో దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ఆ భూములను వేలం వేయడం కుదరదని.. ఈ విషయం

మిగతా 2వ పేజీలో...

## లెక్కలు తీస్తే బొక్కలిరుగుతయ్

- హెచ్‌సీయూ భూములపై రామేశ్వరరావు కన్ను
- హెచ్‌సీయూ భూములపై ఆనాడు కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదు
- ఘాటుగా స్పందించిన టీపీసీసీ మహేశ్‌కుమార్‌గౌడ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**
హెచ్‌సీయూ భూముల వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని యూనివర్సిటీల భూములపై సర్వే చేయించి కాపాడాలని ముఖ్య మంత్రికి రిక్వెస్ట్ చేస్తానన్నారు. లెక్కలు తీస్తే బొక్కలు విరుగుతాయన్నారు. హెచ్‌సీయూ కోసం ఇందిరా గాంధీ 2500 ఎకరాలు ఇచ్చారని తెలిపారు. కేటీ ఆర్, కిషన్ రెడ్డి చేతిలో చెయ్యేసి చెప్పు బావ అనే లాగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రామేశ్వర రావు కన్ను హెచ్‌సీయూ భూములపై పడిందన్నారు. కోర్టులో ఉన్న కారణంగా భూములను కొల్లగొట్టలేక పో యారని తెలిపారు. హెచ్‌సీయూ

మిగతా 2వ పేజీలో...

## మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి

- రంగారెడ్డి జిల్లా కోసం ప్రయత్నం
- కాంగ్రెస్ హైకమాండ్‌కు సిఫారసు
- ఎమ్మెల్యే రంగారెడ్డి కోసం లేఖ
- రాజగోపాల్ రెడ్డి ఆశలపై నీళ్లు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
మంత్రి పదవుల రేసులోకి జానారెడ్డి వచ్చారు. ఐతే ఆయన కోసం కాదు. రంగారెడ్డి జిల్లా కోసం ఆయన లేఖ రాశారు. మంత్రి వర్గంలో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ఆయన లేఖ రాశారు. నల్లగొండ జిల్లాకు చెందిన జానారెడ్డి రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం కావాలని హైకమాండ్ కు సిఫారసు చేయడం వెనుక అంతుబట్టని రాజకీయం ఉ ందని అనుకుంటున్న నేపథ్యం. రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి మాత్రమే గెలిచారు. ఆయన మంత్రి పదవి కోసం సీరియస్‌గా ప్రయత్నిస్తు న్నారు. కానీ రెడ్డి సామాజికవర్గంలో

మిగతా 2వ పేజీలో...

నీలగిరి వార్త

బుధవారం
02- 04- 2025

## ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

ప్రధాని మోదీతో భేటీ



**న్యూఢిల్లీ- నీలగిరివార్త:** చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోదీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణ-ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 'చిలీ మంత్రులు, పార్లమెంటు సభ్యుల బృందం ఢిల్లీలోని మహాత్మాగాంధీ గౌరవార్థం నిర్మించిన రాజ్‌ఘాట్ వద్ద చేరుకుని ఆయనకు నివాళులర్పించాము. భారతదేశం ఆయన వారసత్వాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా మేము ఉమ్మడి ఆసక్తులను పంచుకోవడమే కాదు.. మా ప్రజల భవిష్యత్తు కోసం గొప్ప అవకాశాలనే కాదు.. ప్రాథమిక విలువలను పంచుకున్నాము' అని ఫాంట్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## జర్మనీ యువతిపై అత్యాచారం

పోలీసుల అదుపులో నిందితుడు అస్లాం



**హైదరాబాద్- నీలగిరివార్త:** హైదరాబాద్ నగరంలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జర్మన్ యువతిపై అత్యాచారయత్నం చేసిన అస్లాం అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి మొదటి వారంలో హైదరాబాద్ వచ్చి, నగరాన్ని సందర్శిస్తున్న జర్మన్ యువతి, యువకుడు ఇద్దరూ స్నేహితుల వద్ద ఉండి అక్కడి ప్రదేశాలను చూస్తూ తిరుగుతున్నారు. అయితే.. సోమవారం మార్కెట్ చూసేందుకు జర్మన్ యువతి, యువకుడు బయటకు వచ్చారు. మార్కెట్ సమీపంలో జర్మన్ యువతి, యువకుడిని అస్లాం, అతడి స్నేహితులు చూశారు. నగరాన్ని చూపిస్తానని నమ్మించి జర్మన్ యువతి, యువకుడిని కారులో ఎక్కించుకున్నారు. జర్మన్ యువతి, యువకుడిని సెల్ఫ్‌డ్రైవ్ కారులో పలు ప్రాంతాల్లో తిప్పిన అస్లాం... రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఎయిర్‌పోర్టు రోడ్డువైపు కారును మళ్లించాడు. ఈ క్రమంలోనే ఫొటోలు దిగేందుకు కారు నుంచి అస్లాం స్నేహితులు, జర్మన్ యువకుడు దిగారు. కారు యూటర్న్ చేసుకొద్దామని జర్మన్ యువతిని కారులో తీసుకెళ్లిన అస్లాం... కారును నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి యువతిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడి నుంచి తప్పించుకున్న బాధిత యువతి... తన స్నేహితుడితో కలిసి ఫహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. జర్మన్ యువతి ఫిర్యాదు మేరకు అస్లాంను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

## కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

మొదటిపేజీ తరువాయి..

దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెపా-ౄరు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## లెక్కలు తీస్తే బొక్కలిరుగుతయ్

మొదటిపేజీ తరువాయి..

అన్యాక్రాంత భూముల్లో మై హెూం విహంగ భవనం వెలిసిందంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూముల్లో మైహెూం భవనాలు కట్టారని... అప్పుడు బీజేపీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో అక్కడ రోడ్లు వేశారని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ బినామీలకు భూములు ఇచ్చేపుడు వన్య ప్రాణులు కనపడలేదా అని నిలదీశారు. 534 ఎకరాలు ప్రభుత్వం తీసుకున్నందుకు గోపనపల్లిలో 397 ఎకరాల భూమిని యూనివర్సిటీకి కేటాయించారని తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి కేటీఆర్ రాజకీయ లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూ-పాయల భూములను కొల్లగొట్టింది బీఆర్ఎస్ నాయకులే అంటూ టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. క్యాబినెట్ విస్తరణపై అభిప్రాయాలు చెప్పామన్నారు. అధిష్ఠానం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. తాముఇప్పటి వరకు ఎలాంటి తేదీలు చెప్పలేదని తెలిపారు. సాయంత్రం ఢిల్లీకి వెళ్తున్నామని.. బీసీ సంఘాల నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## హెచ్‌సీయూ భూముల్లో కాంగ్రెస్ విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదును పేరుతో కోర్టు ధిక్కారణకు పాల్పడుతోందని బండి సంజయ్ విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. కంచె గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట అని, తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బండి సంజయ్ కుమార్ అన్నారు. కాగా కంచె గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిల్‌ను న్యాయస్థానం స్వీకరించింది. బుధవారం విచారణ జరగనుంది. ఆ 400 ఎకరాలు హెచ్‌సీయూ భూమి అని, అటవీ భూమిలో వన్య మృగాలకు ఆవాసం ఉండదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి అమ్మి రూ. వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గమన్నారు. ఈ క్రమంలో వట ఫౌండేషన్ 400 ఎకరాల వివాదాస్పద భూముల వ్యవహారంపై ప్రజా ప్రయోజన వాజ్యం దాఖలు చేసింది. కంచె గచ్చిబౌలి భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసరంగా పిటిషన్ స్వీకరించి విచారణ చేపట్టాలని వట ఫౌండేషన్ లాయర్ కోరారు. బుధవారం ఈ పిటిషన్‌ను విచారిస్తామని న్యాయస్థానం పేర్కొంది.

## హామీల అమలులో రేవంత్ విఫలం

బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త:** రైతు భరోసా అమలు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన మాటను నిలబెట్టుకోలేదని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, మాట తప్పడం, రైతులను మోసం చేయడం రేవంత్ రెడ్డికి అలవాటు-గా మారిందని ఆయన ధ్వజమెత్తారు. జనవరి 26న రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులను మార్చి 31లోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని రేవంత్ రెడ్డి ప్రకటించారని, ఆ హామీ ఇంకా నెరవేరలేదని హరీష్ రావు ఎద్దేవా చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 కల్లా రైతులందరికీ రైతు భరోసా అందజేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఏప్రిల్ 1వ తేదీ వచ్చేసినా ఆ నిధుల గురించి ఎలాంటి ప్రకటన రాలేదని ఆయన మండిపడ్డారు. ఉగాది పండుగను పురస్కరించుకుని రైతులు రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూశారని, అయితే వారికి ప్రభుత్వం చేదు అనుభవం మిగిల్చిందని హరీష్ రావు విమర్శించారు. దసరాకు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, సంక్రాంతికి అందిస్తామన్నా నిధులు రాలేదని, ఉగాది నాటికి కూడా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం బాధాకరమన్నారు. కాలండర్లు మారుతున్నా రేవంత్ రెడ్డి మాట మాత్రం మారడం లేదని ఎద్దేవా చేశారు.

# ప్రజలే ముందు తరవాతే మిగతా పనులు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఎపిలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చిపడింది
- కొత్తగొల్లపాలెంలో పెన్షన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు

**బాపట్ల- నీలగిరివార్త :**



ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇసా-ౖమన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని అన్నారు.

# హెచ్‌సియూ భూ వివాదంపై ప్రభుత్వం దృష్టి

- మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- విపక్షాల విమర్శలకు స్పష్టమైన సమాధానం
- బిల్లీరావు చేతిలో ఉన్నభూములను కొట్లాడి సాధించాం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హెచ్‌సియూ భూ వివాదంపై వస్తున్న విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ విషయంలో నిజానిజాలను ప్రజల ముందుంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సిఎం రేవంత్ అధ్యక్షతన పలువురు మంత్రులు కమాండ్ కంట్రోల్ రూమ్‌లో భేటీ అయ్యారు. ఈ భేటీలో పూర్వాపరాలను చర్చించారు. అనంతరం మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఆస్తి, ఒక అంగుళం భూమిని కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంలేదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఈ విషయంలో కొంతమంది వ్యక్తులు, కొన్ని పార్టీలతో అనుసంధానంగా ఉన్న సంఘాలు తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వర్సిటీ భూమి వర్సిటీకే ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ పనికి అడ్డుతగిలితే ఉపేక్షించేది లేదని మంత్రి హెచ్చరించారు. సచివాలయంలో నిర్వహించిన మంత్రుల మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడారు. కంచె గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హెచ్ సీయూ ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. హెచ్ సీ-యూ భూములను గుంజుకుంటున్నారని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు వాస్తవాలు తెలియాలనే తమ ఆలోచన అని అన్నారు. 13 ,01,2004 వరకు ఆ భూములు హెచ్ సీయూవేనని చెప్పారు. ఆ తర్వాత 2004 లో బదలాయింపు కింద హెచ్ సీయూకి పక్కనే 397 ఎకరాలను ప్రభుత్వం కేటాయించిం దన్నారు. ఆనాటి ప్రభుత్వానికి హెచ్ సీయూ 400 ఎకరాలు ఇచ్చిందన్నారు. బిల్లీరావు అనే వ్యక్తి చేతిలో ఇన్ని రోజులు ఆ భూమి ఉందన్నారు భట్టి. ఆ భూమి తమదేనని బిల్లీరావు సుప్రీంలో రిట్ పిటిషన్ వేశారని చెప్పారు. 2014నుంచి2013 వరకు ఆ భూములను బీఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదని భట్టి ప్రశ్నించారు. వేల కోట్ల భూమిని 400 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తికి ఎలా అప్పగిస్తాం. ప్రభుత్వ భూమి ఇంచు కూడా వెళ్లకూడదని కేబినెట్ నిర్ణయించింది. ఈ భూములపై కాంగ్రెస్ సర్కార్ పోరాడింది. హైకోర్టులో కొట్లాడి కేసు గెలిచాం. దశాబ్ద కాలం పోరాడి ఆ భూములను కాపాడినం. వేల కోట్ల విలువైన భూములను ప్రజలకు దక్కేలా చేశాం. ప్రజల కలలను నిజం చేసేందుకు మేం పోరాటం చేస్తున్నాం. మా ఆలోచన అంతా సంపదను సృష్టించడంపైనే. రాజకీయ స్వార్థం కోసం కొన్ని పార్టీలు కుట్ర చేస్తున్నాయి అని భట్టి అన్నారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటున్నామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. హెచ్ సీయూ విద్యార్థులు ఆందోళన పడొద్దు..పార్టీల ప్రలోభాలకు లోనవద్దని సూచించారు. కంచె గచ్చి బౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. 400 ఎకరాలు20 ఏండ్లుగా న్యాయపోరాటంలో ఉందన్నారు. వర్శిటీ విద్యార్థులు, సిబ్బందికి తాము విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు. హెచ్ సీయూ భూమిలో ఇంచు భూమిని కూడా ప్రభుత్వం తీసుకోలేదన్నారు. వారం రోజుల క్రితమే హెచ్ సీయూ వీసీ,సబ్ రిజిస్ట్రార్ తో తాము సంప్రదింపులు జరిపామన్నారు. కొంత మంది వ్యక్తులు విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. తప్పుడు ప్రచారాలను ప్రజలకు చేరవేస్తున్నారు. 2016లో సీనియర్ ఐఏఎస్ అధికారితో కమిటీని వేశారు. గందరగోళం సృష్టించేందుకు బీఆర్ఎస్,బీజేపీ కుట్ర చేస్తున్నాయి. జీవ వైవిధ్యానికి ఎలాంటి నష్టం కల్గించకుండా చూస్తాం. ప్రభుత్వ భూమిలో ఉన్న రాక్స్,లేక్ లను కాపాడుతాం. 2003లో ఆనాటి ప్రభుత్వం తప్పిదం చేసింది. 400 ఎకరాల ప్రభుత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రైవేట్ వ్యక్తి చేతిలో ఉన్న భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది అని శ్రీధర్ బాబు అన్నారు. వారం రోజుల క్రితం హెచ్‌సీయూ వీసీ, రిజిస్ట్రార్‌తో ప్రభుత్వ పరంగా మేం సంప్రదింపులు చేశాం. వారికి స్పష్టంగా చెప్పాం. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యను పరిష్కరించాలని భావించాం. వర్సిటీ భూమి వర్సిటీకే ఉండాలని వారికి తెలియజేశాం. 1500 పైచిలుకు ఎకరాల భూమి వారికి న్యాయపరంగా ఇచ్చేందుకు సిఫార్సులు చేశా-ారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని మీరు మీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో చర్చించాలని సూచించాం. చట్టపరమైన అన్ని హక్కులు కల్పిస్తామని వారికి స్పష్టంగా చెప్పాం అన్నారు. గత రెండు రోజుల నుంచి కొన్ని మీడియా సంస్థలు, కొన్ని పార్టీలకు సంబంధించిన సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారు. ఈరోజు అక్కడ ఉన్న రాక్ ఫార్మేషన్స్, లేక్‌లు, ప్రసిద్ధి గాంచిన మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్‌ను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. హెచ్‌సీయూ పరిసరాల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడతాం. అవన్నీ ప్రభుత్వ భూముల్లో ఉన్నప్పటికీ వాటిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటు-ంది. 400 ఎకరాల ప్రభుత్వ భూమిని న్యాయపరంగానే తీసుకుంటు-న్నాం. హెచ్‌సీయూ విద్యార్థులు ఆందోళనకు గురికావొద్దు. పార్టీల ప్రలోభానికి లోనుకావొద్దని అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## హెచ్‌సీయూ భూవివాదం

మొదటిపేజీ తరువాయి..

బయల్దేరిన బీజేపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

**రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల గృహ నిర్బంధం**

హైదర్‌గూడ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అడ్డగించారు. హెచ్‌సీయూ సందర్శన కు పిలుపునిచ్చిన బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశా-ారు. వివిధ జిల్లాల నుంచి హెచ్‌సీయూ సందర్శనకు బయల్దేరిన పలు యువజన, విద్యార్థి విభాగాల నాయకులను కూడా పోలీసులు ఎక్కడిక్కడే అడ్డుకున్నారు.

**ప్రభుత్వ తీరుపై కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆగ్రహం**

కాగా, ప్రభుత్వ తీరున కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బుల్డోజర్లను వాడి భూములను చదును చేయటం వల్ల అక్కడి జీవావరణం దెబ్బ తింటోందని, ఈ విషయమై ప్రభుత్వం ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తోందనీ ఆయన ఆరోపించారు. ఈ భూముల వేలం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

**ఉస్మానియా విద్యార్థుల ఆందోళన**


ఈ భూములపై హైకోర్టులో కేసు కూడా విచారణలో ఉందని, భూములను కాపాడాలంటూ... ఉస్మానియా యూనివర్శిటీలో విద్యార్థి సంఘాల ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ యూనివర్శిటీలో భూములను పరిరక్షించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. భూములతో పాటు అక్కడి వన్య ప్రాణులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య సమరం**

ఇక ఈ ప్రభుత్వ వ్యవహార శైలి పైన విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యూనివర్సిటీ భూములను ప్రైవేటుపరం చేస్తామంటే ఊరుకోమని వాళ్ళు తెగేసి చెబుతున్నారు. ఇక రాజకీయంగానూ ఈ వ్యవహారం అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య సమరానికి కారణంగా మారింది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

మొదటిపేజీ తరువాయి..



ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తా-రనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు-వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.





## రాత్రి అయిందంటే వింత శబ్దాలు

- ఊరంతా భయంతో రచ్చరచ్చ
- పురుగుల దాడితో గ్రామస్తుల్లో వణుకు
- ఆందోళనకు దిగిన గ్రామస్తులు
- కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన అధికారులు

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**

తినే అన్నం ,తాగే నీళ్లు , చివరికి ఇంట్లోని సామాన్లు , నిత్యవసర సం-ౕకులపై వాలి ముప్పు తిప్పలు పెడుతున్నాయి. పురుగుల దాడితో మూడు నెలలుగా గ్రామస్తులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఇక ఈ పురుగులతో వేగలేం అంటూ ఏకంగా ఆందోళనకు దిగారు గ్రామస్తులు. గత ఏడాది రైతుల నుంచి కొనుగోలు చేసిన జొన్నలను కొల్వారీ గ్రామం వద్ద గోదాంలో నిల్వ చేశారు మార్క్ ఫెడ్ అధికారులు. ఏడాది నుంచి గోదాంలోనే జొన్నలు నిల్వ ఉండటంతో జొన్నలకు పురుగులు పట్టాయి. అధికారులు పురుగుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పురుగుల తీవ్రత పెరిగింది. గోదాంకు సమీపంలోనే గృహ సముదాయాలు ఉండటంతో సాయంత్రం గోదాం నుండి పెద్ద ఎత్తున ఊరి మీద పడుతున్నాయి పురుగులు. పురుగుల నుండి తమకు విముక్తి కలిగించాలంటూ బాధిత గ్రామస్తులు ఏకంగాకలక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన మార్క్ ఫెడ్ అధికారులు గోదాంను పరిశీలించి పురుగుల సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. కలక్టర్ ఆదేశాలతో స్పందించిన అధికారులు గోదాం నుంచి పురుగులు పట్టిన జొన్నలను తీసేస్తామని కొల్వారి వాసులకు తెలిపారు. రెండు మూడు రోజుల్లో సమస్యకు పరిష్కారం చూపకపోతే గోదాంను ముట్టడిస్తామని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు గ్రామస్తులు.

## పేదల ఇండ్ల కూల్చివేతకు వెళ్లిన బుల్డోజర్లు

మొదటిపేజీ తరువాయి..

చదును చేస్తుండడంతో అక్కడి అటవీ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో జింకలు అక్కడ ఏం జరుగుతుందో తెలియక ఆగమాగం అవుతున్నాయి. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియా వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. పెద్ద సంఖ్యలో అర్ధరాత్రి మోహరించిన బుల్డోజర్లతో నెమళ్లు అరుపులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. కంచె గౌచ్చిబౌలిలోని హెచ్‌సీయూ సమీపంలో ఉన్న 400 ఎకరాల భూమిని ఇటీవల కాంగ్రెస్ అమ్మేయాలని కాంగ్రెస్ సర్కారు నిర్ణయించింది. ఆ స్థలాన్ని చదును చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ఈ క్రమంలోనే పెద్ద ఎత్తున బుల్డోజర్లను మోహరించారు. చదును చేయడాన్ని విద్యార్థులు అడ్డుకున్నారు. ఆ భూమి యూనివర్సిటీదేనని పేర్కొంటున్నారు. ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని.. అక్కడ ఉంటున్న జీవరాశిని కాపాడాలని విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

## హస్తినకు చేరిన హెచ్‌సీయు భూముల పంచాయితీ

మొదటిపేజీ తరువాయి..

రక్షించాలని కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచె గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. 700 రకాలఔషధ మొక్కలు 220 రకాల పక్షులతో ఆ ప్రాంతం ఆహ్లాదకర వాతావరణం అలరారుతోందన్నారు. ఈ భూములను రియల్ ఎస్టేట్ గా మార్చి వేల కోట్లు దండుకోవాలని ప్రభుత్వం చూస్తోందని బీజేపీ ఎంపీలు కేంద్ర మంత్రికి వివరించారు. హెచ్ సీ-యూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ భేటీలో ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ కూడా ఉన్నారు.

## 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## సీఎం రేవంత్ రెడ్డి నిజంగా తప్పు చేస్తున్నాడా?

మొదటిపేజీ తరువాయి..

కొత్త పాలన తీసుకొచ్చినప్పటికీ, ప్రజల మనసు గెలుచుకోవడానికి కీలక నిర్ణయాల్లో ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవడం అవ-సరం. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సహజమే, కానీ సామాన్య ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ముందుకు సాగితేనే ఇలాంటి వివాదాలు తగ్గుతాయి. లేదంటే ఈ వ్యవహారం రేవంత్ పాలనకు ప్రతికూల అంశమయ్యే అవకాశం ఉందంటున్న రాజకీయ పరిశీలకులు

## మంత్రి పదవి రేసులోకి జానారెడ్డి

మొదటిపేజీ తరువాయి..

ఎక్కువ మంది ఆశావహులు ఉండటంతో ఆయన పేరు పరిశీలనలోకి రావడం లేదు. జానారెడ్డి ఇప్పు డు పవర్ ఫుల్‌గా కనిపిస్తుండటంతో ఆయ నను మల్ రెడ్డి సంప్రదించినట్లుగా తెలు స్తోంది. ఆయన కోసం జానారెడ్డి లేఖ సాయం చేశారని భావిస్తున్నారు. అదే సమయంలో మంత్రి పదవి కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అవకాశాలను కూడా దెబ్బకొట్టినట్లు గా ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. జానారెడ్డి మాటలు అర్థం కానట్లుగానే ఆయన రాజకీయం కూడా అర్థం కాదు. కానీ ఆ రాజకీయానికి లోతెక్కువ. అందుకే ఆయన తన ఇద్దరు కుమారులను ఎంపీ, ఎమ్మెల్యేలను చేశారు. తాను కూడా చక్రం తిప్పుతున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

బుధవారం 2-4-2025





## ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం రేవూరి ప్రకాశ్ రెడ్డి..



కూకట్ పల్లి ఏప్రిల్ 1నీలగిరి వార్త మంగళవారం నడి కూడా మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,శ్రీకారం చుట్టారని,ఏ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని రద్దు చేయలేరని, పేదవారి గుండెల్లో ఈ పథకం శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.శ్రీమంతులే కాదు పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని అని, ప్రతిరోజు పండుగ కావాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించేది కాంగ్రెస్ పార్టీ అని,మత సామరస్యాన్ని కాపాడేది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.కులగణన చేసి బీసీ లకు విద్యా ఉద్యోగ సామాజిక ఆర్థిక కారణాలు ఆర్థిక అసమానతలు తొలగి అందరూ సమానత్వం ఉండేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో 3 రోజులు వడగళ్ల వానలు..వాతవరణ శాఖ..



కూకట్ పల్లి ఏప్రిల్ 01 నీలగిరి వార్త

నేటి నుంచి 3 రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.గంటకు 40 నుంచి 50 కిమీ. వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేసింది.హైదరాబాద్ మేడ్చల్ నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని పేర్కొంది.గద్వాల్, వనపర్తి, నారాయణపేట్, వికారాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో వడగళ్లతో కూడిన వర్షం కురుస్తుందని వాతావరణశాఖ అంచనా వేసింది.

## తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అనుమల జగన్‌ను కలిసిన బొడ్డు బిక్షపతి గౌడ్



హయత్ నగర్ నీలగిరి వార్త (ఏప్రిల్1):

తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అనుమల జగన్ ను తన ఛాంబర్ లో మంగళవారం కలసి శుభాకాంక్షలు తెల్పిన హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్ బొడ్డు బిక్షపతి గౌడ్, వారితో పాటు ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, గ్రంథాలయ కార్యదర్శి మేకల సతీష్, కార్యనిర్వాహక సభ్యుడు సింగపంగు రాజేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ హైకోర్టు అభివృద్ధి కి మరియు హైకోర్టు నూతన భవనం శంకుస్థాపన కు నూతన అధ్యక్షులు అనుమల జగన్ అహర్నిశలు కృషి చేస్తారని, యువకుడు మరియు ఉత్సవాహంతుడు అయినటువంటి నూతన అధ్యక్షుడు ముందు ముందు మరెన్నో పెద్ద పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలియచేయడం జరిగింది.

## నియామక పత్రాలు ఇచ్చిన తర్వాత లిస్టు పెట్టడమేంటి?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు నిరాశే మిగిలింది. కామారెడ్డి మ్యాన్ పవర్ ఏజెన్సీ వారు నిరుద్యోగ అభ్యర్థులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన కాకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాలు భర్తీ చేసి వారికి మొదటగానే నియామక పత్రాలు అందించేసి అటు తరువాత చివరికి మ్యాన్ పవర్ ఏజెన్సీ కార్యాలయం వద్ద మెరిట్ లిస్టును అతికించడం అనుమానాలకు తావిస్తోంది. అభ్యర్థులు మెరిట్ లిస్టులో చూసుకొని అభ్యంతరాలు తెలియజేద్దాం అనుకుంటే నియామక పత్రాలు అందించేసి అటు తర్వాత మెరిట్ లిస్టు అతికించడం ఏమిటని వాపోతున్నారు. మెరిట్ లో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు కాకుండా ఇతరులకు ఆ పోస్టు రావడంతో రిజర్వేషన్, మెరిట్, ఎక్స్పీరియన్స్ ప్రతిపాదికన కాకుండా డబ్బులు ఇచ్చిన వారికే పొరుగు సేవల ఉద్యోగాలు ఇచ్చారంటూ అభ్యర్థులు ఆందోళనకు దిగారు. ఎలాగైనా సరే దొడ్డిదారిన డబ్బులు తీసుకొని ఈ పోస్టులు భర్తీ చేసిన మాన్ పవర్ ఏజెన్సీని తొలగించి, అన్ని అర్హతలు గల అభ్యర్థులకు పొరుగు సేవల ఉద్యోగాలను అందించాలని కోరారు. మెడికల్ కళాశాల అధికారులు, మాన్ పవర్ ఏజెన్సీతో కలిసి నిరుద్యోగ అభ్యర్థులను మోసం చేశారని, కలెక్టర్ దీనిపై శ్రద్ధ చూపి నిరుద్యోగ అభ్యర్థులకు ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరారు.

## రైతుల సమస్యల పై కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం

**మాయమాటలతో రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి.**

**రైతుల సమస్యల పరిష్కారం కొరకై బీజేపీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 04.2025 నాడు ' రైతు సత్యాగ్రహ దీక్ష .**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షను విజయవంతం చేయాలి**




హనుమకొండ నీలగిరి వార్త.

బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి పిలుపు.కాంగ్రెస్ పార్టీ మాయ మాటలతో రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చింది అని, అధికారంలోకి వచ్చిననాటి నుండి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా వారి కన్నీటికి కారణం అయ్యింది అని, రైతుల సమస్యలను పరిష్కారం కొరకు బీజేపీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 04.2025 నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దరైతు సత్యాగ్రహ దీక్ష చెప్పటనున్నట్లు బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి , బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. మంగళవారం హనుమకొండ హంటర్ రోడ్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై సత్యాగ్రహ దీక్ష విజయవంతం కొరకు దిశానిర్దేశం చేశారు. ఈ యొక్క సత్యాగ్రహ దీక్షకు బిజెపి నాయకులు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు అని, ఈ దీక్షలో రైతులతో పాటుగా ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, జాతీయ, రాష్ట్ర, జిల్లాల నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, ప్రజాప్రతినిధులు, బిజెపి కిసాన్ మోర్చ నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొంటారు అని కొలను సంతోష్ రెడ్డి తెలియజేశారు.ఈ సమావేశంలో బిజెపి హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర బాధ్యులు జగన్మోహన్ రెడ్డి, మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర నాయకులు పెద్ది మహేందర్ రెడ్డి, పుల్యాల రవీందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృతరావు, బిజెపి జిల్లా నాయకులు నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్, కేతిపెల్లి సంపత్ రెడ్డి, నాగరాజు, అరణ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 4న యాదవ సంఘ భవనం బంగారు గండి మైసమ్మ విగ్రహం ఆవిష్కరణ

**అఖిలభారత యాదవ మహాసభ**

**బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి**


**ఒకే రోజు రెండు ప్రారంభత్సవాలు**

**యాదవ కుల బాంధవులు భారీగా తరలి రావాలి**

**దేవరకొండ పట్టణ యాదవ సంఘం అధ్యక్షుడు నల్లగాసు విజయ్ కుమార్**

దేవరకొండ నీలగిరి వార్త





దేవరకొండ పట్టణంలోని తాటి కోల్ రోడ్ లో గల దేవరకొండ అఖిలభారత యాదవ సంఘం భవనం అఖిలభారత యాదవ మహాసభ, తో పాటు మహబూబ్నగర్ రోడ్ లో గల శ్రీ మద్దెలమ్మ దేవాలయంలో ప్రతిష్ఠించబడుతున్న బంగారు గండి మైసమ్మ విగ్రహావిష్కరణ ఈ నెల నాలుగవ తేదీ శుక్రవారం రోజు ప్రారంభించనున్నట్లు దేవరకొండ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల నాలుగున ఉదయం యాదవ సంఘం భవనం ప్రారంభించుకొని వేలాదిగా కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించి అఖిలభారత మహాసభ నిర్వహించి, బంగారు గండి మైసమ్మ విగ్రహాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ , నలగొండ వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బిజెపి రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు యాదవ్,తో పాటు యాదవ సంఘం రాష్ట్ర జిల్లా నాయకుల చేతుల మీదుగా ప్రారంభించదరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా యాదవ సోదరులు మహిళలు యువకులు, అత్యధికంగా హాజరై యాదవ సంఘం భవన ప్రారంభోత్సవానికి బంగారు గండి మైసమ్మ విగ్రహావిష్కర కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

## 3 న నగరానికి శ్రీ దత్త విజయానంద తీర్ద స్వామీజీ రాక

**4 న ప్రత్యేక పూజలు హెూమం**

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



అవధూత దత్త పీఠం ఉత్తరాది పతి.పరమహంస పరి వ్రజాకా చార్య వర్య శ్రీ శ్రీ శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ ఈ నెల 3 వ తేదీన సాయంత్రం శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రం నకు విచేస్తున్నారు అని శ్రీ గణపతి సచ్చిదానంద దత్త జ్ఞాన బోధ సభాట్రస్ట్ సభ్యులు వైవీ వామన్ రావు మంగళ వారం దత్త క్షేత్రంలో తెలిపారు.. వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతం లో గల శ్రీ రామాలయం ప్రతిష్ట జరిగి 12 సంవత్సరాలు పూర్తి కాగా 4 వ తేదీ శుక్రవారం ఉదయం రామాలయంలో కుంభభిషేకం.. నిర్వహిస్తారని..తెలిపారు అదే రోజు సాయంత్రం ములుగు రోడ్డు లోని దత్త క్షేత్రం లో లోక కల్యాణర్థం.. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నక్షత్ర యుక్త.. నవ గ్రహ మహ యాగం.. ప్రజలకు శుభాలు జరగాలి అని ప్రత్యేక పూజ హెూమం జరుగుతుంది అని హెూమం పూర్తి అయినాక శ్రీ స్వామీజీ పూర్ణహుతి నిర్వహిస్తారని తెలిపారు ఈ సందర్భంగా జిల్లాలోని ఎమ్మెల్యే లు.. ఎమ్మెల్సీ లు.. ఎంపీ.. మంత్రి.. మేయర్ తో పాటు పలువురు అధికారులు.. నగర ప్రముఖులు భక్తులు తదితరులు స్వామీజీ వారిని దర్శించుకుంటారని.. ఈ ఏడాది రాసులు వాటి ఫలాలు స్వామీజీ తెలుపుతారని అందరికి మహ దర్శనం ఉంటుంది అని అనంతరం అందరికి ప్రసాదం వితరణ జరుగుతుంది అని తెలిపారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైన మొదటి సారిగా నిర్వహిస్తున్న హెూమం లో పాల్గొనాలని వైవీ వామన్ రావు తెలిపారు ఈ కార్యక్రమం లో డాక్టర్ కంటెమ్ లక్ష్మినారాయణ.. %ుతీశీట ఎ% శివ రామ కృష్ణ ప్రసాద్.. చకిలం ఏకంబరం.. కేతిరెడ్డి విజేందర్ రెడ్డి.. తోట శివకుమార్.. నిమ్మల యుగేందర్ రావు.. వడిచర్ల శ్రీనివాస్.. జూలూరు శ్రీనివాస్ రావు వద్దే రవీందర్ డాక్టర్ వద్దిరాజు శర్వాణి.. కర్రు ఓంప్రకాష్.. కొక్కుల రాజేంద్రప్రసాద్.. మెడిశెట్టి కుమారస్వామి..తో పాటు మాతృ మండలి సభ్యులు పాల్గొన్నారు.

## హనుమకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

హనుమకొండ నీలగిరి వార్త.



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మంగళవారం హనుమకొండ డివిజన్ పరిధిలోని సుబేదారి, హన్మకొండ, కెయూసి పోలీస్ స్టేషన్లతో పాటు హన్మకొండ ట్రాఫిక్, సుబేదారి మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా హన్మకొండ డివిజన్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. ట్రై సిటి పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకోసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసిపి దేవేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏసిపి సత్యనారయణ, ఇన్స్పెక్టర్లు సతీష్,సత్యనారయణ,రవికుమార్, సీతారెడ్డి, సువర్ణతో పాటు స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లిలో సన్న బియ్యం పంపిణీ

**నిరుపేదల ఆనందమే కాంగ్రెస్ లక్ష్యం..**

**నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.**



కూకట్ పల్లి ఏప్రిల్ 1నీలగిరి వార్త

నిరుపేదల ఆనందమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సక్క పల్లి గ్రామ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, పరకాల ఎమ్మెల్యే రేవంత్ రెడ్డికి నడికూడ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ %గ్జ్ష% పాడి కల్పన ప్రతాపరెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుర్రాల సాంబరెడ్డి మలకపేట టెంపుల్ డైరెక్టర్ నిట్టె బాలరాజు సీనియర్ నాయకులు నాగుల శ్రీనివాసరావు కొడపాక ఐలయ్య గ్రామ ప్రధాన కార్యదర్శి తలగంపరాజు ఆవుల సుమన్ పాడి వివేక్ రెడ్డి జుక్కజువ్వ రాజు యాదవ్ పాల్గొన్నారు.

# గచ్చిబౌలి భూములపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు...

కూకట్ పల్లి ఏప్రిల్ 01నీలగిరి వార్త



రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిది. అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికి వేయలేమని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోంది. వట ఫౌండేషన్ అనే ఎన్ జి ఓ దాఖలు చేసిన కేసులో ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ భూములను వేలం వేయడం కుదరదు. ఈ విషయం తెలిసి కూడా రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది. చెట్లను తొలగిస్తూ, మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోంది. ఆ భూములను మొక్కలు చెట్లు నరికి వేసి అమ్మి వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గం అని ఆయన అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు.గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విద్యార్థులపై మీడియా పై పోలీసుల దాడి. ఇదేనా కాంగ్రెస్ పాలన బిఆర్ఎస్వి నాయకులు

**హెచ్ సియూ భూముల విక్రయం విరమించు కోవాలి**

**అరెస్ట్ లను తీవ్రంగా ఖండించిన..పోతు అనిల్ కుమార్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో బి ఆర్ ఎస్వి నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలు అన్యాక్రతం అవుతున్న దానికి విద్యార్థులు చేస్తున్న నిరసనను పోలీసులు అడ్డుకొని విద్యార్థుల పై దాడి చేస్తూ కనీసం మహిళలు అని కూడా చూడకుండా వారిని దేశద్రోహుల అరెస్ట్ చేయడం అమానుషంని మీడియా కావరేజ్ కోసం వెళ్లిన మీడియా పై దాడిని మేము తీవ్రంగా కండిస్తున్నాంని యూనివర్సిటీ కి చెందిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకోవడమే ఇందిరమ్మ రాజ్యమాఅని ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని ఏర్పాటు చేయలేని అసమర్థత నాయకుడు రేవంత్ రెడ్డి అని విద్యార్థుల జోలికి వస్తే బిఆర్ఎస్వి చూస్తూ వూరుకోదు ని సీఎం నిర్ణయని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తాం అన్నారు ఈకార్యక్రమంలో తుమ్మల దిలీప్ ఎండి పర్వేజ్. శివ. రాకేష్ సందీప్. రఫీలు వున్నారు.

# సన్నం బియ్యం పంపిణీనీ ప్రారంభించిన ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కిమ్య నాయక్ తో కలిసి ప్రారంభించారు.. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు ఇచట మండల నాయకులు అధికారులు నరసింగాపూర్ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు చింతకుంట రామస్వామి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అంటే ప్రభుత్వ భూములను అమ్మడమా..

**హామీలు కొండంత అమలు చేయడంలో గోరంతబి**

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్**

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థుల పైన, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అణచివేతను అడ్డుకునేందుకు భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేలు,బీజేవైయం నాయకులు , ప్రజా ప్రతినిధులు వారికి అండగా నిలబడి సంఘీభావం తెలిపేందుకు ఎక్కడ వస్తారో ఎక్కడ పనులు ఆపేస్తారో భూముల వేలం ఎక్కడ ఆగిపోతుందేమోనన్న భయంతో తో ఈరోజు అందరినీ హౌస్ అరెస్టులు ఎక్కడికక్కడ నిర్బంధించి ఎక్కడికి కదలనివ్వకుండా , ఏ పని చేసుకొనివ్వకుండా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని గోపనపల్లి లోని నివాసంలో నిర్బంధించడం జరిగింది, ఈ సందర్భంగా మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 1974 లో 2300 ఎకరాల భూమిని అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీ ఏర్పాటుకు ఇవ్వడం జరిగిందని, తరవాతి ప్రభుత్వాలు కొంత భూములను ఐ.ఎస్.బి, ట్రిపుల్ ఐటీ, స్టేడియం, బస్ డిపో, జీహెచ్ఎంసీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం ఇలా కొన్నిటికి కేటాయించడం జరిగిందని, ఆ తర్వాత 2000 లో ఒక స్పోర్ట్స్ సంస్థకు 400 ఎకరాలు కేటాయించగా వాటిని వారు వినియోగించుకొని పక్షంలో తిరిగి ప్రభుత్వం అధీనం చేసుకుంది ,ఎన్నో సార్లు యూనివర్సిటీ వారు రిజిస్టర్ చేసుకోవాలని చూసిన ప్రభుత్వం నుండి సరైన స్పందన లేక ఆగిపోయిందని, ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అని చెప్పుకునే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో ఇందిరా గాంధీ కేటాయించిన భూములను యూనివర్సిటీ కి కనీస సమాచారం లేకుండా వేలం వేసేందుకు సిద్ధమై జేసీబీ లతో చెట్లు కొట్టి భూమి చదును చేసే కార్యక్రమం చేపట్టడం ఈ ప్రభుత్వ దివాలుకొరుతనానికి నిదర్శనం అని అన్నారు,ఈమధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం కానీ ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం అని కొనియాడారు, ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను పార్టీ తరఫున అడుగుతున్నాము,రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థుల పైన యూనివర్సిటీ భూముల పైన వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది, ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలన్నారు, గచ్చిబౌలి,భారత దేశంలోని



ఏ నగరంలో కూడా అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి,పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మరియు దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే, భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది. సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది,ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని అడుగుతున్నామన్నారు, ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగిల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది, ఈ భూములపై మొన్నీమధ్యే 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30 వేల కోట్ల రూపాయలను సేకరించాలని ప్రయత్నం చేస్తుంది, రేవంత్ రెడ్డి కి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండా పైన ఉన్నాడు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు, ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు,ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారు. 45000 ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు, అడ్డమొచ్చిన విద్యార్థులను, ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది, అక్కడ బుల్డోజర్లు చేస్తున్న కార్యక్రమాలు, అక్కడ ఉన్న వన్య ప్రాణులు అరుస్తున్న విజువల్స్ మీకు కనిపిస్తలేదా, హైకోర్టులో ఇప్పటికే ఈ అంశంపైన పర్యావరణహితం కోసం ప్రజా ప్రయోజన వాజ్యం వేయడం జరిగిందని, అయితే ప్రభుత్వం హైకోర్టు ఆదేశాల కన్నా ముందే అరాచకంగా వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరం అన్నారు, రాహుల్ గాంధీ గతంలో ముంబై ఆరాయి అడవులపైన జాతీయ స్థాయిలో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లో హస్దేయో అడవులను ఇతరులకు కేటాయించకుండా రాహుల్ గాంధీ మాట్లాడారు. హైదరాబాద్ భవిష్యత్తును, పిల్లల భవిష్యత్తును రాష్ట్ర ప్రభుత్వం పణంగా పెడుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు, ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన మీ ప్రభుత్వానికి ప్రజాస్వామ్య స్ఫూర్తి ఉండాల్సిన అవసరం లేదా రాహుల్ గాంధీ ?, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూముల పైన చేస్తున్న రాజకీయం వలన ఇబ్బందులు పడుతున్న పిల్లలు ,పర్యావరణం, వన్యప్రాణుల రోదనలు మీకు వినిపించడం లేదా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఫుట్‌బాల్ ఆడి మరీ అక్కడున్న భూముల పైన కన్ను వేసిండు. అందుకే పిల్లలు, పర్యావరణం, సెంట్రల్ యూనివర్సిటీ ఏమైనా సరే ఆ భూములు వదిలిపెట్టనని ఈ రోజు అరాచకంగా వ్యవహరిస్తున్నాడు, మా పార్టీ తరఫున సెంట్రల్ యూనివర్సిటీకి రావాలని అనేకమంది అడుగుతున్నారు. విద్యార్థుల ఆందోళనను రాజకీయం చేస్తాడని మా పార్టీ తరఫున ఇప్పటిదాకా నేరుగా అక్కడికి పోలేదు, ఈ అంశాన్ని సరైన వేదికలపైన ఈ అంశాన్ని లేవనెత్తుతాము. ప్రజాక్షేత్రంలో కూడా రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం, ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగాలు ఉండవు అంటూ చెప్పింది రేవంత్ రెడ్డి కాదా.. మరిప్పుడు అవన్నీ ఏమయ్యాయి రేవంత్ రెడ్డి పిల్లలు ఇద్దరు యూనివర్సిటీ పిల్లలను అరెస్టు చేశారని, జైలుకి పంపించారని చెబుతున్నారు, వారికి అండగా ఉంటాము. వాళ్లకి న్యాయపరంగా అన్ని రకాల సహకారాలు అందిస్తాము. ఆ ఇద్దరు విద్యార్థుల ఆచూకీని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బయటపెట్టాలని డీజీపీని విజ్ఞప్తి చేస్తున్నాం, వైస్ ఛాన్సలర్ అనుమతులు లేకుండా పోలీసులు వెళ్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి వెళ్లే హక్కు పోలీసులకు ఉండదు కానీ విచ్చలవిడిగా పోలీసులను పంపించి విద్యార్థులను భయ భ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారు, ఆడ పిల్లలను కూడా ఇబ్బందులు పెడుతున్నారు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు లాంటి వాళ్ళు ఈ అంశంలో ఎందుకు మాట్లాడట్లేదు? వారికి పిల్లల తరఫున నిలబడేందుకు మనసు ఎందుకు రావడం లేదో అర్థం కావట్లేదన్నారు, విద్యార్థులకు మా పార్టీ తరఫున భరోసా ఇచ్చాము. మా పార్టీ తరఫున మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి మా ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి భూములు వేలం పనులు ఆపాలని మెమొరాండం ఇవ్వడం జరిగిందని,భూముల వేలం అడ్డుకుని తీరుతాం అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాయకులు బుచ్చిరెడ్డి, వరప్రసాద్, మారం వెంకట్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ , సీనియర్ నాయకులు సురేష్ మల్లేష్, మహేష్, అభిషేక్, సాయి మురళి మొదలగువారు పాల్గొన్నారు.

# దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించింది

**పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం..**

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు,2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి..

ఇచ్చిన మాట నెరవేర్చేందుకు నిరంతరం శ్రామిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ.రేవంత్ రెడ్డి , మంత్రులకు ధన్యవాదాలు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ తెలిపారు..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు నల్లగండ్ల గ్రామంలోని రేషన్ దుకాణం నందు పేదలకు పంపిణీ చేసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ .ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేసే పథకాన్ని సీఎం



.రేవంత్ రెడ్డి , మంత్రులు ఉగాది సందర్భంగా హుజూర్ నగర్ వేదికగా ప్రారంభించారని తెలిపారు.రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.

నేడు ఏప్రిల్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ఇప్పటివరకు పంపిణీ చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయడం కోసం రూ.2,800 కోట్ల కేటాయించిందని తెలిపారు.. రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం,ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,కుమార్, ముకుంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# బండ రామేశ్వర పల్లిలో రక్తదాన శిబిరం విజయవంతం

**- 27 యూనిట్ల రక్త సేకరణ..**

**- రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేత..**






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త విలువల కొరత కారణంగా మాజీ సర్పంచ్ భాశెట్టి మీనా నాగరాజు సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైందని సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ వేసవి కాలం రావడంతో ప్రభుత్వ వైద్యశాలలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వలు లేకపోవడంతో ఈ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి కోసం రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని,రక్తానికి ప్రత్యా మ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదాతలు ముందుకు వస్తేనే సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడవచ్చునని అన్నారు,ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న బాశెట్టి నాగరాజును సన్మానించడం జరిగింది. 27 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది. కామారెడ్డి రక్తదాన సమూహ ఉపాధ్యక్షులు వెంకటరమణ,టెక్నీషియన్లు అమర్ ప్రమోద్, నాయక్, పోషెట్టి,ఫయాజ్ గ్రామంలోని యువజన సంఘాల సభ్యులు,గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న మాజీ తాజా మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియా మంగళవారం రోజున తన కుటుంబ సభ్యులతో పాటు కామారెడ్డి పట్టణ ప్రజల సుఖసంతోషాలు ఉండాలని కామారెడ్డి మాజీ తాజా మున్సిపల్ చైర్ పర్సన్ ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి. మంగళవారం వేములవాడలో రాజరాజేశ్వర స్వామిని, దేవస్థానంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆమె దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో పాటు రైతులు పాడిపంటలు బాగా పండాలని పూజలు



చేసినట్టు తెలిపారు.

# ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన 140 డివిజన్ అధ్యక్షుడు



మల్కాజ్గిరి నీలగిరి వార్తా ప్రతినిధి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని 140 డివిజన్‌లో ఈ రోజు డివిజన్ అధ్యక్షుడు జీడి సంపత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు తినేలా సన్న బియ్యం ఇస్తున్నామని , అలాగే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇచ్చిన ప్రతి హామీని ప్రజలకు చేరువయ్యేలా చేస్తామని ఈ పథకాలన్నింటినీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సానాది శంకర్, శ్రీకాంత్, శోభన్, శ్రీశైలం, వినయ్, లక్ష్మీపతి, పాల్గొన్నారు.

# ఆన్లైన్ షాపింగ్‌లో మోసపోయిన మహిళ కేసు నమోదు : ఎస్సై

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి మండలం రుద్రరం గ్రామానికి చెందిన షేర్ల భావన గత నెల 26 నాడు ఇంస్టాగ్రామ్ లో ఒక డ్రెస్ చూసి దాన్ని ఆన్లైన్లో ఆర్డర్ చేసినది గత నెల 30 డ్రెస్ విషయమై ఒక గుర్తు తెలియని వ్యక్తి భావనకు ఫోన్ చేసి మీ డ్రెస్ ను మేము పంపిస్తున్నాము. కానీ అటు డ్రెస్ పై ట్యాక్స్ ఉంది అంటూ నీ డబ్బులు చెల్లిస్తే తిరిగి మీ డబ్బులు మీకు వస్తాయి. అని చెప్పడంతో ఆమె నమ్మి మొదటగా 3000 పంపగా తర్వాత అట్టి గుర్తు తెలియని వ్యక్తి మాయమాటలు చెప్తూ 40,118 రూపాయలు కాజేసాడు. అయినా కూడా అట్టి వ్యక్తి మరిన్ని డబ్బులు పంపు అంటూ వేధించడంతో మోసపోయాను అని గ్రహించి ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

పిర్యాదురాలు వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయడంతో 16000 రూపాయలు హెూల్డ్ లో పడినాయి. మండల ప్రజానీకానికి పోలీసుల విజ్ఞప్తి గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే నమ్మి ఓటిపి లు చెప్పి మోసపోవద్దు.

# మానవత్వం చూపిన కామారెడ్డి పట్టణ పోలీస్‌లు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఒక మతిస్థిమితం సరిగా లేని వ్యక్తి రోడ్ పై గాయాలతో పడి ఉండగా, అతడిని గమనించిన బ్లూ కోల్ట్ సిబ్బంది నర్సింలు, వెంకటేష్ లు వెంటనే స్పందించి, అతనికి ప్రాథమిక చికిత్స చేసి, తగిన సపర్యలు చేసిన అనంతరం అతడిని ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెల్లి చికిత్స చేయించడం జరిగినది.

# సంక్షేమ బోర్డు పరిరక్షణే మన ధ్యేయం

## ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి




దేవరకొండ నీలగిరి వార్త

భవన నిర్మాణ కార్మిక సంఘం దేవరకొండ మండలం ఆరవ మహాసభ మండల కేంద్రంలోని పల్లా పర్వత రెడ్డి భవన్లో జరిగింది ఈ మహాసభలో ఏఐటీయూ జెండాను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఎగురవేశారు ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పల్లా నరసింహారెడ్డి ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని నిర్మాణ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మరిన్ని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక చట్టాల హక్కులను కాలరోస్తూ పని గంటల విధానం పెంచుతూ కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తుందని ఆయన అన్నారు రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరడానికి ఈ ప్రభుత్వం అనేక ఆంక్షల పెడుతూ కాలయాపన చేస్తూ కార్మికుల ఇబ్బందులు గురిచేస్తుందని ఒక కార్మికుడు తాను సంక్షేమ బోర్డులో చేరాలని గాని రెన్యువల్ చేసుకోవాలన్న గాని నెలలు తరబడి ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల నుంచి బయట పడాలంటే పోరాటాల శరణ్యం అని ఆయన పిలుపునిచ్చారు భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల పెంచాలని సహజ మరణాన్ని ఐదు లక్షల వరకు పెంచాలని పెళ్లి కానుక 30 వేల నుండి 50 వేలకు పెంచాలని డెలివరీ కేసుని 50 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మహాసభకు గ్యార వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నరసింహ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి దేవ సుదర్శన్ రెడ్డి ఏఐటియుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకటరాములు మండల కార్యదర్శి అలమూని మల్లయ్య కొమెరి సైదులు ఎర్ర లక్ష్మీ నారాయణ పల్లె యాదయ్య పవన్ మల్లయ్య వెంకటయ్య యాదయ్య శీను పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.:

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును మంగళవారం సమయము ఉదయం జరిగినది, ఈ కార్యక్రమానికి సహకరించినవారు గోపగాని యాదగిరి ధర్మపత్ని మాధవి లత దంపతులు. మామునూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని రాణి దంపతులు, ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురువయ్య ధర్మకర్తలు: గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మేరిగ కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, మరియు శ్రీనివాసరావు. ప్రదీప్. సంతోష్. వీరస్వామి. కుమార్. ముడుంబై లక్ష్మి. అరుణమ్మ. అనన్య. పల్లవి. చరణ్య. లక్ష్మీనరసమ్మ. మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

## 36వ వార్డు సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఫరూక్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమం దేశానికి ఆదర్శమని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఫరూక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో రాష్ట్ర ప్రజలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తూ ప్రజల అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. కార్యక్రమంలో అబ్బాస్, మురళీ, మహేష్, మజూర్, గఫార్, సిద్దు ,వార్డు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను ఆపే వారే లేరా? - జిల్లా యాదగిరి

నీలగిరివార్త /ఏప్రిల్ 1/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్




వేములపల్లి మండలం కేంద్రంలో నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలను నివారించే వారే లేరా ? అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి అన్నారు, మంగళ వారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రం లో అనునిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలకు కారకులు ఎవరని ప్రశ్నించారు, ఒక రెండు నెలల్లో ఓ 10 రోడ్డు ప్రమాదాలు జరగడానికి సర్వీసు రోడ్డు లేకపోవడమే ప్రధాన కారణమని అన్నారు, ఈ ప్రమాదాలను నివారించాలంటే సర్వీసు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని లేనియెడల అధికారుల సమక్షంలోనే రోడ్డు నిర్బంధం చేసి సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని దానికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాతంగి సత్యం మల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి తెలంగాణలో సన్న బియ్యం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పటానికి పాలాభిషేకం మాజీ సర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి చేతుల మీదుగా





నీలగిరి వార్త పాలకీడు

నేటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ షురూ కానుంది. రెండు రోజుల క్రితం హుజూర్ నగర్ వేదికగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనం గా ప్రారంభమైంది సన్నబి య్యం పంపిణీ. నేటి నుంచి హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో షురూ కానుంది. రాష్ట్ర జనాభాలో 85శాతం మంది పేదలకు ప్రజాపంపి ణీ వ్యవస్థ కింద నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ కానుంది. రాష్ట్రంలో రేషన్ పంపిణీలో విప్లవాత్మక మార్పు నేటి నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో రేషన్ షాపుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ షురూ కానుంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయను న్నారు. ఉగాది పండగను పురస్క రించుకుని మార్చి 30వ తేదీన సూర్యపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభం అయ్యింది. సోమవారం రంజాన్ పర్వదినం అనంతరం 1వ తేదీ ద్రుష్ట్యా మంగళవారం ఉత్సాహ భరిత వాతావర ణంలో ఆయా జిల్లాలలో మండలాలలో గ్రామాలలో మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు మండల నాయకుల, చేతుల మీదుగా సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# పేదలకు వరం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ

## తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి





నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపతుడున్న పథకం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ పేదప్రజలకు వరమని రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు ఉదయం సూర్యాపేట రూరల్ మండలం తాళ్ల కాంపాండ్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి నాయకత్వంలో జరిగిన పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామిలను 90% అమలు చేసిందని అన్నారు. గత పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక దివాళా తీసిందని, కెసిఆర్ ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పు చేశారని, ప్రస్తుత ప్రభుత్వం నెలకు 6500 కోట్ల రూపాయలు అప్పు లకు వడ్డిలు కట్టడం జరుగుతుందని అన్నారు. అయినప్పటికీ ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా 90 లక్షల రేషన్ కార్డు దారులకు, మూడు కోట్ల మంది ప్రజలకు సంవత్సరానికి పదివేల కోట్ల రూపాయల వ్యయంతో సన్నబియ్యం పంపిణీ చేపట్టడానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ధరావత్ వెంకన్న నాయక్, తండు శ్రీనివాస్, వల్దాసు దేవేందర్, యాట ఉపేందర్, గ్రామ నాయకులు ముదిరెడ్డి చైతన్య రెడ్డి, మాజి ఉప సర్పంచ్ పాముల సైదులు, ఎన్ వెంకటరెడ్డి, పాముల మల్లేష్, నోముల నాగరాజు, ఎలుక సంతోష్, పల్స జానయ్య, చల్లా లింగారెడ్డి, చల్లా కృష్ణారెడ్డి, బూర జానయ్య, శంకర్, వల్లమల్ల రాంబాబు , డీలర్ గోర్ల గన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ బస్టాండ్లో చలివేంద్రం ప్రారంభం



దేవరకొండ నీలగిరి వార్త

వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్ గ్రేటర్ దేవరకొండ ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండ్ ఆవరణములో మేఘ చలివేంద్రం

దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి తీవ్ర రూపం దాల్చుతుండడంతో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇలాంటి చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్న వాసవి క్లబ్ వాసవి వనిత క్లబ్లను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ 104 ఏ ఐపీసీ లు లకుమారపు మల్లయ్య సుకన్య, బెల్లిదే మాధవి రవీందర్,గోవిందు కొండయ్య శైలజ డిస్టిక్ చైర్మన్ అర్థం రమేష్ డిస్టిక్ సెక్రెటరీ నీలా సంజీవ కుమార్ ఆర్ఇసి ఆలంపల్లి పద్మ వాసవి క్లబ్ అధ్యక్షులు సముద్రల సహదేవుడు వనిత క్లబ్ అధ్యక్షులు గుమ్మడవెల్లి మహాలక్ష్మి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు చేదళ్ళ వెంకటేశ్వర్లు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు వాసా వెంకటేశ్వర్లు వాసవి క్లబ్ కార్యదర్శి కొడుకుల పుల్లయ్య కోశాధికారి గార్లపాటి శ్రీనివాసులు వనిత క్ల బ్ కార్యదర్శి వీరమల్ల భాగ్యమ్మ కోశాధికారి శీల చంద్రకళ అన్ని సంఘాల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు.

# సన్న బియ్యం స్కీమ్ ఒక వరం..

## పేదోళ్లకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

## ఎమ్మార్వో-ఆంజనేయులు

## ఎంపీడీవో-రమేష్ దీన్ దయాల్..





మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 01

మునగాల: మునగాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలోపేద కుటుంబాలకు సన్న బువ్వ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మునగాలమండల అధికారులు ఎమ్మార్వో ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మాజీ ప్రజాప్రతినిధులతో వివిధ గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఈపథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు పేద ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నదని పేదోళ్ల కండ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా ప్రజలకు సన్నబియ్యం అందించిన దాఖలాలు లేవని చెప్పారు.తెల్ల రేషన్ కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి, ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ప్రతినెల సన్నబియ్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ సన్నబియ్యం,స్కీమ్ ను ప్రతి ఒక్కవినియోగదారుడు సద్వినియోగంచేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, మాతంగి బసవయ్య, సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్, బిజెపి మండలపార్టీ అధ్యక్షులు బద్దిరాజు కృష్ణ ప్రసాద్, ఎన్నెపల్లి వీరబాబు,జిల్లేపల్లి వెంకటేశ్వర్లు,సోమపంగు గోపి, జిల్లేపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. రేపాల గ్రామంలో మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో మంగళవారం సన్న బియ్యం పథకంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు వరికెల రమేష్, తాజ మాజీ సర్పంచ్ పల్లి రమణ వీరారెడ్డి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ,ప్రభుత్వం పేదల కోసంఅనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. ఎన్నికలకు ముందు తమ పార్టీ వాగ్దానాలను అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ కృష్ణయ్య, లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ సారిక చిన్న రామయ్య, బెజవాడ సీతారాములు, పల్లి సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వెన్న నిఖిల్ రెడ్డి విగ్రహం ఆవిష్కరణ

## ఆవిష్కరించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి




నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వెన్న రవితేజ రెడ్డి తమ్ముడు వెన్న నిఖిల్ రెడ్డి చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత భాధాకరమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కాసరబాద్ సమీపంలోని వారి వ్యవసాయ క్షేత్రం లో వెన్న నిఖిల్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని, స్మారక వనాన్ని జగదీష్ రెడ్డి ప్రారంభించారు. నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్న నిఖిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. భగవంతుడు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ రెడ్డి తల్లిదండ్రులు వెన్న సతీష్ రెడ్డి మాధవిలు, సోదరుడు రవితేజ రెడ్డి లు పాల్గొని నిఖిల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్, గండూరి ప్రకాష్, ఆకుల లవకుశ, ఉప్పల ఆనంద్, మొరిశెట్టి శ్రీనివాస్, జీడి భిక్షం, నెమ్మది భిక్షం, సవరాల సత్యనారాయణ, తహెర్ పాషా, బూర బాలసైదులు, వల్దాసు జాని, బత్తుల జాని, గాలి సాయి కిరణ్, ఈదుల యాదగిరి, కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# గ్రూప్-1లో ప్రతిభ చాటిన యరగాని నవీన్ గౌడ్




నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగాని నవీన్ గౌడ్ 474 మార్కులతో 210 ర్యాంక్ సాధించి,ప్రతిభ కనబరిచాడు. చిన్నప్పటి నుంచి చదువుల్లో చురుకుగా ఉండే నవీన్ గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యరగాని గురవయ్య, జయలక్ష్మిహర్షం వ్యక్తం చేశారు. నవీన్ ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు హుజూర్ నగర్ పట్టణం లో, 8 నుంచి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలలో. ఇంటర్ విజయవాడలో. ఐఐటి ముంబైలో విద్యనభ్యసించాడు. గ్రూప్-1 లో ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు, పట్టణ ప్రముఖులు నవీన్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యరగాని శ్రీనివాస్, జయమ్మ, సత్యనారాయణ ఉమా.వెంకటేశ్వర్లు, పద్మ.యశోద, కమల, వెంకటేష్.భరద్వాజ్ ఉష ,ఉమామహేష్, హరీష్ ,రమేష్, నాగరాణి, కుమార్ సోనీ .శ్రీజ. తదితరులున్నారు.

# యువత బెట్టింగ్లకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి

నాంపల్లి నీలగిరి వార్త ఏప్రిల్ 01:



యువత బెట్టింగ్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పూదరి సైదులు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టి ఆర్థికంగా కృంగిపోయి అప్పుల పాలై ఆస్తులు అమ్ముకొని అవమానాలపాలై ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో యువత ఉన్నారని యువతి దేశానికి బావి భారత పౌరులు కాబట్టి సన్మ ర్గంలో నడవాలని ఆయన అన్నారు.

# యువత బెట్టింగ్లకు మత్తు పానీయాలకు దూరంగా ఉండాలి బొల్ల శివ శంకర్ సంస్థాన్



నారాయణపూర్ నీలగిరి వార్త ఏప్రిల్ 01:

యువత బెట్టింగ్లకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టి ఆర్థికంగా కృంగిపోయిఅప్పుల పాలై ఆస్తులు అమ్ముకొని అవమానాలపాలై ప్రాణాలు పోగొట్టుకున్న ఎందరో యువత ఉన్నారని యువతి దేశానికి బావి భారత పౌరులు కాబట్టి సన్మ ర్గంలో నడవాలని ఆయన అన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లక్ష్యం

**ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ గురించి ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎంతో ముందు చూపుతో గరీబ్ గాలకు అందుబాటులో ఉండాలని ,రెక్క ఆడితే కానీ డొక్కా ఆడని గరీబ్ గాలకు సన్న బియ్యం అందుబాటులోకి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయం అని. ఇది చాలా మంచి నిర్ణయమని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని శాసనసభ్యులు మదన్మోహన్ తెలియజేయడం జరిగింది.

# హెచ్సీయూలో ఉన్న మూగజీవాలకు పునరావాసం ఏర్పాటు చేయాలి

**బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్ కుమార్.**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
బిజెపి నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త జంతు ప్రేమికులు ఈరోజు హెచ్సీయు లో చికోటి ప్రవీణ్ కుమార్ ను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు చికోటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తాను హెచ్సీయూలో ఎన్నో మూగజీవాలు జాతీయ పక్షి నెమలి, జింకలు, కుందేలు ఎన్నో మూగజీవాలు బలైతున్నాయని తాను ఒక బీజేపీ నాయకుడు గానే కాకుండా ఒక జంతు ప్రేమికుడిగా ప్రశ్నిస్తున్నానని ఇప్పటికే హైదరాబాద్ నగరంలో 55% పైబడి అడవుల నరికివేత జరిగిందని పచ్చదనమే లేదని హైదరాబాద్ నగరంలో భవిష్యత్ తరాలకు పచ్చదనమే లేకుండా రేవంత్ రెడ్డి చేస్తున్నాడని ఇది అమానుషమని. కనీసం మూగజీవాలకు వీరే ఆవాసం అన్న చూపియ్యాలని చికోటి ప్రవీణ్ కుమార్ తెలియజేయడం జరిగింది.

# అక్రమఅరెస్టులనుఖండిస్తూ నేడు జిల్లావ్యాప్తంగానిరసన ప్రదర్శనలు చేపట్టాలి

**సిపిఎం పార్టీజిల్లాకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు**



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 01
మునగాల:హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను,అమ్మి వేయడానికి నిరసిస్తూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పై కేసులు ఎత్తివేయాలని,ఏప్రిల్ రెండో తేదీన బుధవారం సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల పట్టణ కేంద్రాల్లో నిరసనకార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు,ప్రభుత్వం తన ఖజానాని నింపుకోవడం కోసం యూనివర్సిటీ భూములను వేలంవేయడం అన్యాయమని ఆయనఅన్నారు,అట్టి భూములు భవిష్యత్తు తరాలకు ఉపయోగపడతాయని విద్యాభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని వారువిమర్శించారు,గత మూడు,నాలుగు రోజుల నుండి విద్యార్థుల పైన నిరసనకారుల పైన అక్రమ అరెస్టులు చేయటం సరియైనది కాదని. అని ఆయన అన్నారు అక్రమ కేసులతో ఉద్యమాన్ని ఆపలేరు అనివారుహెచ్చరించారు,రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు విద్యార్థుల పైన ఆందోళన కారుల పైన.నిర్బంధాన్ని ఆపాలని రేపు జిల్లావ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాల్లో ప్రజలు వేలాదిగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# కేంద్ర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడుతో బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ

**మామూనూరు విమానాశ్రయన్ని త్వరితగతిన పూర్తి చేయాలని.**

**ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రాంమోహన్ నాయుడుతో భేటీ అయ్యారు.పార్లమెంట్ ప్రాంగణంలోని మంత్రి ఛాంబర్ లో మంగళవారం సాయంత్రం ఎంపీలు ఆయనతో సమావేశమై తెలంగాణలో విమానశ్రయాల ఏర్పాటుపై చర్చించారు.మామూనూర్ (వరంగల్) విమానాశ్రయం పనులు మొదలు పెట్టి త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా కోరారు.నిజాం కాలంలో నిర్మించిన మామూనూర్ నుంచి గతంలో విమాన సర్వీసులు నడిచాయని,ఇక్కడ నుండి తిరిగి విమానాలు ప్రారంభిస్తే వరంగల్, దాని పరిసర జిల్లాలకు చెందిన ప్రయాణీకులకు సౌకర్యవంతంగా ఉంటుందని ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంత్రి రాంమోహన్ నాయుడుకు వివరించారు.అలాగే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రానికి సమీపాన ప్రతిపాదిత విమానశ్రయం ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిందిగా వారు మంత్రిని కోరారు.సింగరేణి సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు నవభారత్,ఐటీసీ, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్ సహా పలు పరిశ్రమలు నెలకొన్నాయని,దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చేపోయే భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసే విమానాశ్రయం సౌకర్యవంతంగా ఉంటుందని మంత్రి నాయుడుకు బీఆర్ఎస్ ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు వివరించారు.అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లా కేంద్రాల సమీపాన ప్రతిపాదిత విమానశ్రయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సిందిగా ఎంపీలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.



# బట్టబయలైన అవుట్ సోర్సింగ్ నియామకాల బాగోతం

**నీల నాగరాజు**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
ఇటీవల మెడికల్ కళాశాల పొరుగుసేవల నియామకాల ల్లోని అవినీతి మరోసారి బయటపడింది. మెడికల్ కళాశాల వాళ్ళు నోటిఫికేషన్ వేసి దరఖాస్తు చేసుకున్న వాళ్ళ నుండి స్క్రూట్నీ చేసి మెరిట్ లిస్ట్ ప్రదర్శించిన వాళ్లలో తక్కువ శాతం వచ్చిన వాళ్ళకి, ఇప్పటి నియామకాల్లో జాబ్ రావడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అప్పటి జాబితాలో 38 శాతం ఉన్న వ్యక్తికి ఇప్పటి జాబితా లో 70 శాతం ఎలా వచ్చిందో మ్యాన్ పవర్ ఏజెన్సీ వాళ్ళు చెప్పాలి. అర్హతలు ఉన్న వ్యక్తికి కాకుండా డబ్బులు ఇచ్చిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం దారుణమన్నారు.
ఈ నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ వేసి పారదర్శకంగా నియామకాలు చేపట్టాలని కలెక్టర్ ని కోరుతున్నామన్నారు.లేని పక్షంలో బాధిత అభ్యర్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.అదే విధంగా మెడికల్ కళాశాలలో ఉద్యోగం చేస్తున్న ఒక అధికారి తన అధికార దుర్వినియోగంతో తన వాళ్ళకి ఉద్యోగాలు ఇప్పించారని తెలిసిందని,దీనిపై కూడా విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దయాకర్,ఉపాధ్యక్షులు నితీష్, కార్యదర్శులు విజయ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలోని పాన్ షాప్‌లపై స్పెషల్ డ్రైవ్ తనిఖీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి పట్టణములో ఉన్న దాదాపు 20 వరకు పాన్ షాపుల నందు స్పెషల్ డ్రైవ్ చేసి, తనిఖీ లు చేయడం జరిగింది. ఇందులో సిరిసిల్ల రోడ్ లో ఉన్న ఎం ఎం పాన్ షాప్, శ్రీరామ్ నగర్ లో ఉన్న తులసి కిరాణా దుకాణం వద్ద, పారడైజ్ పాన్ మహల్ షాప్, కావేరి పాన్ షాప్, వింటేజ్ కేఫ్ లపై వీరు ప్రజల ఆరోగ్యానికి హానికరమైన టొబాకో ప్రొడక్ట్ లను అమ్మడమే కాకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించే విధముగా ధూమపానం చేసే విధంగా ఏర్పాట్లు చేసుకోవడం, పబ్లిక్ స్మోకింగ్ ను ప్రోత్సహించడం, పిల్లలకు సిగరెట్, మొదలగు వాటిని అమ్మడం చేస్తున్నందున, వీరిపై క్రిమినల్ కేసులు చేయడం జరిగింది. అంతేగాక మరికొంత మంది వారి షాపు ల వద్ద పబ్లిక్ స్మోకింగ్ చేయిస్తున్నందున వారిపై కూడా కేసులు చేయడం జరిగింది.
ఇకమీదట కామారెడ్డి పట్టణంలో గాని మరియు ఎక్కడైనా గాని ప్రజారోగ్యానికి ఇబ్బంది కలిగించే విధంగా స్మోకింగ్ చేయు పదార్థాలను ఎవరైనా అమ్మినా, పబ్లిక్ స్మోకింగ్ కి ప్రోత్సహించిన, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడిన, అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని పోలీస్ వారి తరుపున హెచ్చరించడం జరుగుతుంది.

# కరన్సీ నోటు పై డాక్టర్ బి ఆర్.అంబేడ్కర్ చిత్ర పటాన్ని ముద్రించాలి: బొమ్మెర శ్రీనివాస్ డిమాండ్







నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో:
కొత్తగూడెం షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మర శ్రీనివాసు మాట్లాడుతూ 01-04-1935 నుండి నేటి వరకు 90 సంవత్సరాల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ డే ను గుర్తు చేస్తూ బొమ్మర శ్రీనివాసు శుభాకాంక్షలు తెలిపారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యమంలో అంబెద్కర్ పాత్ర, అంశాలను వివరిస్తూ డాక్టర్ అంబేద్కర్ 1915 లో అన్సెంట్ ఇండియన్ కమార్స్ అనే సిద్ధంత గ్రంథాన్ని 1916 లో నేషనల్ డివిడెండ్ ఆఫ్ ఇండియా ఏ హిస్టారిక్ అండ్ అనలైస్టికల్ స్టాడి అనే పుస్తకం రాయటం ద్వారా పిహెచ్డి పొందారు. 1920 లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ ద్వారా డి.ఎస్స్. పొందారు 1923 లో ది ప్రాబ్లం ఆఫ్ రూపి ఇట్స్ ఒరిజన్ ఎని అనే పుస్తకం వ్రాశాడు డాక్టర్ అంబేద్కర్ చేసిన ప్రతిపాదనలు వల్లే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 1935 లో ఏర్పడిందని అందుకు ఖచ్చితంగా కరెన్సీ మీదా అంబెద్కర్ చిత్రపటాన్ని వేయాలని కోరారు. అలా చేయకపోవటం వల్ల ఆధిపత్య కులాల కుట్రగా అభివర్ణించారు.ది ప్రాబ్లం ఆఫ్ రూపి అరిజన్ అండ్ సొల్యూషన్స్ అనే గ్రంథం ఆధారంగా ఆర్.బి.ఐ నీ స్థాపించడానికి బ్రిటిషు ప్రభుత్వం ఏర్పాటు చేసినా హేల్స్ న్యగ్ కమిషన్ ముందు ఆర్.బి. ఐ విధి విధానాలు పని తీరు మరియు అడ్మినిస్ట్రేషన్ అన్ని రూపొందించి అంబేద్కర్ ప్రవేశపెడితే కమిషన్ లోని సభ్యులందరూ దాన్ని ఏకాభిప్రాయంతో ఆమోదించారు అలాంటి గ్రంథం రూపకల్పన లో అంబేద్కర్ పాత్ర ఎంతుందో అర్థం చేసుకోవచ్చు బ్రిటిషు ప్రభుత్వం 1935 రిజర్వ్ బ్యాంకు ఇండియాని రిజర్వు బ్యాంకు ఆఫ్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరిక మోడల్ లో పెట్టాలని ఆలోచన చేసింది ఆ సమావేశానికి అక్కడ ప్రతినిధులు కూడా వచ్చినప్పుడు అందరు ఆయన వ్రాసిన గ్రంథాన్ని చేత్తో పట్టుకొని సభకు హాజరైనారు అలాంటి వ్యక్తి ఉన్నత విద్యావంతుడు దార్శనికుడు మేధావి అధునిక భారత పితామహుడు బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ ఒక్క గొప్ప వ్యక్తిని విస్మరించడం మన వ్యవస్థ లోపం ఔనా? కాదా? అని ప్రశ్నించారు.ఇకనైనా మను వాద పార్టీలను వారి యుక్క కుట్రలను మనం గ్రహించాలి లేదంటే మనా తప్పిదలకు భారీ మూల్యం చెల్లించు కోవాల్సినా పరిస్థితులు ధాపు రిస్తుంది అని బొమ్మర శ్రీనివాసు ఘాటుగా విమర్శించారు ప్రభుత్వలు కరెన్సీ నోటు పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని సభ ముఖంగా తీర్మానం చేసి కేంద్రానికి సమర్పించాలని కోరారు ఈ సమావేశానికి జే.ఎ.సి నాయకులు వెంకటాపుల్లయ, ఎడ్ల ఎలియ.తుల్జా ప్రసాద్ సాహు రజిని అంబేద్కర్. తదితరులు పాల్గొన్నారు....

# పబ్లిక్ ప్లేస్‌లో "పందుల షెడ్"!

**19వ డివిజన్ కాశీబుగ్గ, ప్రభుత్వ స్థలంలో అక్రమంగా పందుల షెడ్ నిర్మాణం.**

**పందుల షెడ్" తొలగించండి. మున్సిపల్ అధికారులకు స్థానికుల విజ్ఞప్తి.**

**పందుల షెడ్ నుండి వచ్చే దుర్వాసన వల్ల చుట్టూ పక్కల నివాసం ఉంటున్న ప్రజలకి ఇబ్బందులు.**





వరంగల్ సిటీ నీలగిరి వార్త.
19వ డివిజన్, కాశీబుగ్గ ప్రధాన రోడ్డు నుండి ఎస్ఆర్ నగర్ వెళ్ళే దారిలో, రోడ్డు పక్కన పార్క్ ఉంటుంది.
పార్క్ గోడకు, రోడ్డుకు మధ్య ఉన్న స్థలంలో, అక్రమంగా రేకుల షెడ్‌లి వేసి, పందుల పెంపకం చేస్తున్న పట్టించుకునే నాథుడు లేరు.పక్కనే ఉన్న పార్క్ లో చిన్న పిల్లలు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం వెళ్తే, ఈ పందుల షెడ్ వల్ల భరించలేని దుర్వాసన, దుర్గంధభరితమైన కలుషితమైన వాతావరణంలో పిల్లలు పార్క్ కు వెళ్ళలేని పరిస్థితి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పందుల కోసం వేసిన రేకుల షెడ్ తొలగించాలని స్థానికుల విజ్ఞప్తి. జనావాసాల మధ్య, పందుల కోసం రేకుల షెడ్ వేసి, షెడ్ ముందు రాత్రి పూట ఆటోలు పెట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన తీరు.రాత్రి వేళ రోడ్డు మీద మహిళలు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది. ఆటోల్లో కూర్చొని ఉంటున్న ఆకతాయిలు?స్థానిక 19వ డివిజన్ కార్పొరేటర్ కు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవట్లేదు అని వాపోతున్న స్థానికులు.పైసలు వచ్చే పనులకు పెద్ద వ్యాపారితో కలిసి దగ్గరుండి మరి పనులు చేయడం ప్రజలకు ఇబ్బంది ఉండే ఇలాంటి షెడ్డును తొలగించే పని చేయకపోవడం ఏంటో? స్థానిక కార్పొరేటర్ కే తెలియాలంటున్న డివిజన్ ప్రజలు. పబ్లిక్ ప్లేస్ లో పందుల షెడ్? ఇదేంది అని అడిగితే దౌర్జన్యం చేస్తున్న షెడ్డు యజమాని.. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అనడం కార్పొరేటర్ చొరవ తీసుకుని షెడ్ తొలగించి, పార్క్ పరిసరాలను శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఎదురుగట్ల పద్మశాలి సంఘ అధ్యక్షునిగా కోడం శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం ఎదురుగట్ల గ్రామం లో పద్మశాలి సంఘ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మాజీ అధ్యక్షులు కోడం గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా కోడం శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది నూతనగా ఎన్నుకొన్న ఉపాధ్యక్షుడిగా బత్తుల నాగరాజు కోశాధికారిగా కోడం గంగాధర్ ప్రధాన కార్యదర్శిగా కోడం కనకయ్య గౌరవ అధ్యక్షునిగా కోడం గోవర్ధన్ ముఖ్య సలహాదారులుగా కోడం శ్రీనివాస్ తండ్రి వెంకటేశం బొమ్మెన పద్మనాభం కనకుంట్ల అంజయ్య అలిశెట్టి రాజేశం నరసయ్య తండ్రి లక్ష్మి నరసయ్య మరియు కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు కొడం శ్రీనివాస్ మాట్లాడుతూ నా యొక్క ఎన్నికలకు సహకరించిన నా యొక్క కుల బంధువులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# క్రేడా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పూర్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలకు నామినేషన్ పత్రాలు దాఖలు సోమవారంతో ముగిసింది. అధ్యక్ష స్థానానికి లక్ష్మీ నరసింహ గౌడ్, పిట్ల రాములు, కార్యదర్శికి రామ్ చందర్ నాయక్, కోటేశ్వర్, రాజ్ కుమార్, కోశాధికారికి రాజలింగం, బాలనర్సు, చంద్రం నామ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# హైదరాబాద్ హెచ్ సీయు భూములను పరిరక్షించండి

**పార్లమెంట్ ప్రసంగంలో విజ్ఞప్తి చేసిన ఎంపీ రవిచంద్ర**




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.హైదరాబాద్ గచ్చిబౌలిలో నెలకొన్న సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేసేందుకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని రాజ్యసభలో మంగళవారం సాయంత్రం మాట్లాడుతూ ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ భూముల్లో చెరువులతో పాటు అరుదైన వృక్ష సంపదతో పాటు పెద్ద సంఖ్యలో జింకలు నెమళ్లు పక్షులు ఉన్నాయని,ఇది జీవవైవిధ్యానికి నెలవుగా ఉందని ఎంపీ వద్దిరాజు వివరించారు.అత్యంత విలువైన ఈ భూముల్ని వేలం వేయవద్దంటూ విద్యార్థులు,అన్ని వర్గాల ప్రజలు అభ్యర్థిస్తున్నారని, వీటిని కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**-ఉచిత పథకాల కోసం భూములు అమ్మడం సరికాదు.**

**-ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగరీ అరుణ్ కుమార్.**

నీలగిరి వార్త.
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థుల పైన పోలీసుల అక్రమ అరెస్టులు చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తూదని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్ బేగారి అరుణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సెంట్రల్ యూనివర్సిటీ ముందు ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాను విజయవంతం కాకుండా ప్రభుత్వం పోలీసులతో ఉదయం నాలుగు గంటలకే ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్వహించడాన్ని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ చాలా తీవ్రంగా ఖండిస్తుంది హెచ్చరించారు.కంచె గచ్చిబౌలి లోని 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను ప్రభుత్వం వెంటనే వేలాన్ని ఆపి ఆ భూముల యూనివర్సిటీకి దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రేవంత్ రెడ్డికి ప్రతిఘటన తప్పదని విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు ఖబర్దార్ రేవంత్ రెడ్డి విద్యార్థులతో ఆడుకోవాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని 400 ఎకరాల భూముల వేలాన్ని ఆపాలని అన్నారు లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని అన్నారు పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు సమీర్ ,చందు, పామెన రమేష్ తదితరులు పాల్గొన్నారు.